రాహుల్‌గాంధీకి శుభాకాంక్షలు

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని నాంపల్లి నియోజకవర్గం విజయ్‌నగర్ కాలనీకి చెందిన గ్రీన్‌స్టార్ యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎండీ షానవాజ్‌బేగ్ ఆదివారం ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– మెహిదీపట్నం, జూన్ 23

షాదీముబారక్ చెక్కులు పంపిణీ

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గంలో మంజూరైన 260 షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను దారుస్సలాంలో ఎమ్మెల్యే అందించారు. ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, ఆరిఫ్ రిజ్వాన్, ఎండీ మూసా, సర్పరాజ్ సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 23

పద్మశాలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

పద్మశాలి సంఘం అంబర్‌పేట కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూన్ 23 : అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శివంరోడ్డులోని న్యూ అజాం కాంప్లెక్స్‌లో సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్‌కుమార్, కోశాధికారి బి.అశోక్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గం పద్మశాలి సంఘం కార్యాలయాన్ని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు, గౌరవాధ్యక్షుడు ఎనుగంటి నరేందర్‌లతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పద్మశాలి సంఘం చాలా పటిష్టంగా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలవడానికి సంఘం ప్రతినిధులు కృషి చేశారని చెప్పారు. తనకు మద్దతు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. సంఘానికి సొంత స్థలం సంపాదించుకుంటే దాని భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షుడు డా.పుట్టపాండురంగయ్య, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.మార్తా రమేశ్, సలహాదారులు ప్రొ.తాటికొండ వెంకటరాజయ్య, నక్క రమేశ్, ఉపాధ్యక్షులు ఎ.అంజయ్య, గంగిశెట్టి సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు గంజి వెంకటరమణ, తీగల నరేందర్, పి.మధుసూదన్, సంయుక్త కార్యదర్శులు గంధమల్ల శ్రీనివాస్, గంగిశెట్టి మల్లేశ్, కార్యవర్గసభ్యులు ఆవుల రాములు, నాగుల రాజేందర్, పులిపాటి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు పి. దామోదర్, కడిగె శ్రీనివాస్, సంఘం నాయకులు కోట వెంకటేశ్, శ్రీధర్, వనమాల రాజేందర్, రచ్చ శ్రీనివాస్, కిశోర్, రవికాంత్, సాయినిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శివశంకర క్రాంతి సేవాసమితి కార్యవర్గం

కార్వాన్, జూన్ 23 : కార్వాన్‌లో శివశంకర క్రాంతి సేవాసమితి నూతన కమిటీని ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడుగా పడాల అనంతక్రిష్ణ, ఉపాధ్యక్షుడుగా రావుల రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా సట్టగల్ల శ్యాంలింగం, సహ కార్యదర్శులుగా రావుల పవనకుమార్, కోశాధికారిగా నల్ల నర్సింగ్‌రావు, క్రీడా కార్యదర్శిగా ఎర్రోళ్ల శ్రీకాంత్, సాంస్కృతిక కార్యదర్శిగా పొట్టిపొచ్చాల లల్లూ, కార్యవర్గ సభ్యులుగా పడాల రమేశ్, పాశం ప్రణయ్‌రామ్, జితేశ్ శర్మ, పానుగంటి వెంకటేశ్వర్‌రావు, నల్వడే మహేశ్వర్, ఏ వెంకటేశ్వర్ లు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

ఎన్నికైన శివశంకరక్రాంతి సేవాసమితి నూతన కార్యవర్గం ప్రతినిధులు

పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యాదగిరి

ఎన్నికైన డీడీ అండ్ సీఈ కాలనీ పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

అంబర్‌పేట, జూన్ 23 : అంబర్‌పేట నియోజకవర్గం డీడీ అండ్ సీఈ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా చిలువేరు యాదగిరి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రాచబత్తిని అజయ్‌కుమార్, ఎలగందుల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగం నాగేశ్వర్, కోశాధికారి గంజి వెంకరమణ, జాయింట్ సెక్రటరీగా నందాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శంకర్‌గారి నర్సింగ్ రావు, కార్యవర్గ సభ్యులుగా పోగుల శ్రీనివాస్, పులిపాటి శ్రీనివాస్, దేవులపల్లి రాజేశ్, భావాండ్ల ఆంజనేయులు, దోమల లింగం మూర్తి, చీఫ్ పాట్రన్‌గా ప్రొ. తాటికొండ వెంకటరాజయ్య, చీఫ్ అడ్వైజర్‌గా డాక్టర్ మార్తా రమేశ్, గౌరవాధ్యక్షులుగా డాక్టర్ పుట్ట పాండురంగయ్యలు ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు కొనసాగనుంది.

'మహా శూన్యం' గ్రంథావిష్కరణ

'మహా శూన్యం' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ కె.వి. రమణాచారి

రవీంద్రభారతి, జూన్ 23 : తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాంస్కృతి బంధు సారిపల్లి కొండల్‌రావు ఆధ్వర్యంలో యువకళావాహిని నిర్వహణలో రచయిత డా.దీర్ఘాసి విజయభాస్కర్ రచించిన 'మహా శూన్యం' గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమాన్ని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కె.వి. రమణాచారి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయభాస్కర్ రచించిన 'మహా శూన్యం' పుస్తకం చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. సభకు సారిపల్లి కొండలరావు అధ్యక్షత వహించిగా ఓలేటి పార్వతీశం, పి. రజనికుమారి, రాచకొండ అరుణ రవికుమార్, కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు నిర్వహించిన అహోఆంధ్ర భోజా సాంస్కృతిక సినీ సంగీత విభావరి ఆకట్టుకున్నది.

'కార్యకర్తల కృషితో తెలంగాణలో విజయం'

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న నగర మహిళా మెర్చా నాయకురాలు అనురాధాగుప్త శిరీషా, శోభాచందర్, సావిత్రి

కాచిగూడ,జూన్ 23: కార్యకర్తల సమష్టి కృషితోనే తెలంగాణలో 8 పార్లమెంటరీ సీట్లు సాధించినట్లు కేంద్ర బోగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రెండవ సారి కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.కిషన్‌రెడ్డిని బర్కత్‌పురలోని ఆయన నివాసంలో నగర మహిళా మెర్చా సీనియర్ నాయకురాలు జి.అనురాధాగుప్త ఆధ్వర్యంలో ఆదివారం కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిరీషా, శోభాచందర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన గ్రేటర్ కన్వీనర్‌గా కల్యాణ్‌నాయక్

సంజీవ్ నాయక్ నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న కల్యాణ్‌నాయక్

చిక్కడపల్లి, జూన్ 23 : సేవాలాల్ సేన గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్‌గా వర్త్య కల్యాణ్‌నాయక్ నియమితులయ్యారు. ఆదివారం సేవాలాల్ సేన వవ్యస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్, రమేశ్ నాయక్ మహారాజ్, రాష్ట్ర కాన్వీనర్ సైదానాయన్, వెంకన్న నాయక్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కల్యాణ్‌నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ సేన బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, తమకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనలో సేన ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్‌కు ధన్యవాదలు తెలిపారు.

క్వార్టర్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం టోలిచౌకి ఎండీలైన్స్‌కు చెందిన ఎంఐఎం నాయకులు షకీల్, హబీబ్ చావుష్, జహంగీర్ లు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించారు. ఎండీలైన్స్‌లో క్వార్టర్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

– మెహిదీపట్నం, జూన్ 23

తాగునీటి పైపులైన్లకు మరమ్మతులు ..

ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని సాబేర్ నగర్ కేహెచ్‌కె ఫంక్షన్ హాల్ వద్ద 600 ఎంఎం డయా తాగునీటి పైపులైన్ల లీకేజీ కారణంగా మరమ్మతు పనులను జలమండలి అధికారులు ఆదివారం చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం నాయకుడు ఎండీ. మూసా, జలమండలి మేనేజర్ జీవన్‌తో కలిసి పర్యవేక్షించారు.

– మెహిదీపట్నం, జూన్ 23

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ బిర్లాసైన్స్ సెంటర్ ప్రాంగణంలోని భాస్కర ఆడిటోరియంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం సుమన్‌ను నిర్వహకురాలు విజయమాధవి సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

కిషన్‌రెడ్డి ని కలిసిన..నేతలు

కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రిగా నియమితులైన జి. కిషన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు బండారి శ్రీనివాస్, దేవర వంశీ, అనీల్ తదితరులు.

– కార్వాన్, జూన్ 23

ఆయూష్‌కు రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలి

కాచిగూడ, జూన్ 23: ఆయూష్‌లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ఆయూష్ విభానికి రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని పెన్షనర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం కాచిగూడలో వారు మాట్లాడుతూ.. నెన్నళ్లుగా కమిషనర్‌ను నియమించకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కావడంలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకొని ఆయూష్‌కు కమిషనర్‌ను నియమించాలని కోరారు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, జూన్ 23 : గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(50)హైదరాబాద్ బిర్యాని ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురికి తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్క, కాకి రంగు ప్యాంట్ ధరించి ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712660543లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

రైల్లో దొంగతనం

కాచిగూడ,జూన్ 23: అజంతా రైల్లో ప్రయాణికుని బ్యాగులోంచి గుర్తుతెలియని వ్యక్తులు నగదు, ఫోన్‌ను తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లిలోని పిరాజిగూడ ప్రాంతానికి చెందిన ఎస్.శ్రీనివాస్(57)అజంతా రైల్లో ఏ-4లో కాచిగూడకు వస్తుండగా నిజామాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో బ్యాగు చూసుకునేసరికి అందులోని వేయ్యి రూపాయలు, ఖరీదైన ఫోన్‌ను దొంగిలించారు. ఆదివారం శ్రీనివాస్ కాచిగూడ రైల్వే పోలీసలకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపారు.

మరో వ్యక్తి బ్యాగు...

అజంతా రైల్లో ప్రయాణికుని బ్యాగు మాయమైంది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన జేవీ ప్రసాద్(31)అజంతా రైల్లో బి-4లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యంలో బ్యాగు చూసుకునేసరికి అందులో ఉన్న 2 ఖరీదైన ఫోన్‌లు, క్రెడిట్, డెబిట్, కార్డులను దొంగిలించారు. ఆదివారం జేవివీ ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపారు.

గుడిమల్కాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

ఎన్నికైన గుడిమల్కాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రతినిధులు

కార్వాన్/ మెహిదీపట్నం, జూన్ 23 : గుడిమల్కాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ కోసం ఆదివారం స్థానిక శివాలయం ప్రాంగణంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కె. నాగేందర్, ఉపాధ్యక్షుడిగా బి. గిరిధర్, ప్రధాన కార్యదర్శిగా జె. అశోక్, సంయుక్త కార్యదర్శిగా బాబాగౌడ్, కోశాధికారిగా ఎం. మహేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా సత్యప్రకాశ్, విద్యా కార్యదర్శిగా ఎం. మహేశ్, క్రీడా కార్యదర్శిగా పి. నాగెందర్‌లను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. గుడిమల్కాపూర్ బస్తీ అభివృద్ధి కోసం పని చేస్తామని నూతన కమిటీ తెలిపింది.

ఆంధ్రా.. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని మంత్రికి వినతి

మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానిస్తున్న వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు

రవీంద్రభారతి, జూన్ 23 : ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఆదివారం వివిధ సాహితీ సంస్థల అధినేతలు ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని వారు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. అందజేసిన వారిలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్, రామకృష్ణ చంద్రమౌళి,అర్ధ చంద్రప్రకాశ్‌రెడ్డి, మేక రవీంద్ర, గంట మనోహర్‌రెడ్డి, నరసింహశర్మ, అక్కి నరసింహులుగౌడ్ ఉన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ కి ఘన నివాళి

ఇందిరాపార్కు చౌరస్తాలో శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రమేశ్‌రామ్, కార్పొరేటర్ రచనశ్రీ

కవాడిగూడ, జూన్ 23: శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ గొప్ప మానవతావాది అని బీజేపీ ముషీరాబాద్ నియోజక వర్గం కన్వీనర్ మల్లంపేట రమేశ్‌రామ్, కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ అన్నారు. ఆదివారం ఇందిరాపార్కు చౌరస్తాలో కవాడిగూడ బీజేపీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టికల్ 370కు, గో వధ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒక దేశంలో ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండరాదని నినదించిన వ్యక్తి అని కొనాయడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశ్, పరిమళ్‌కుమార్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎంసీ మహేందర్ బాబు, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, కేశవ రాజు, రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, రఘునాథ్, దిలీప్ యదవ్, అనిల్ కుమార్, కుమార్‌గౌడ్, నందు, శ్రీనివాస్, చిత్ర కుమార్, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణకు కృషి చేయాలి

పర్యావరణ సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ సామాజిక వేత్త, పర్యావరణ నిపుణులు మహ్మద్ ఖాన్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహ్మద్ ఖాన్ మాటాడారు. అంబేద్కర్ లా కళాశాల ప్రిన్సిపాల్ సృజన, ఆల్ ఇండియా ఉమెన్స్ సంస్థ జాయింట్ సెక్రటరీ సుప్రియ భలేరా, విద్యార్థులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, జూన్ 23

రాంనగర్, వీఎస్టీ, నాగమయ్యకుంట తదితర ప్రాంతాల్లో ఆదివారం కురిసిన వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. పలు చోట్ల నీరు నిలువడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న జీహెచ్‌ఎంసీ మాన్‌సూన్ బృందాలు రంగంలోకి దిగి నీటి తొలగింపు చర్యలు చేపట్టాయి.

– చిక్కడపల్లి

'అపూర్వ' సమ్మేళనం

గోల్కొండ ప్రభుత్వ పాఠశాల 1987-88 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం గోల్కొండలో గెట్ టు గెదర్‌ను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రకాశ్ బాబు, వసంత్ రెడ్డి, కె.దేవేందర్, జగదీశ్, రుక్ముద్దీన్, ఇమ్మాన్యుయెల్, ఎస్.చారి, కుమార్, రవీందర్, రాజ్‌కుమార్, జె.రెడ్డి, శిరాజ్, పద్మ, సుల్తానా, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 23